## భూపాలపల్లిలో ఆరు నామినేషన్లు దాఖలు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 9(నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి అసెంబ్లీ స్థానానికి గురువారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా మంతెన సంపత్, రవి పటేల్, జన శంఖారావం పార్టీ నుంచి ఎస్ అఖిల్‌రెడ్డి, భారత్ డెవలప్ పార్టీ నుంచి చేపూరి ఓదెలు యాదవ్, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎస్ రమేశ్ గుప్తా తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి రమాదేవికి సమర్పించారు.



శాయంపేట : పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లిలో గండ్ర నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు




ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి, చిత్రంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ సిరికొండ, ఎన్నికల ఇన్‌చార్జి సారయ్య, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి


### గండ్ర సమక్షంలో

## బీఆర్ఎస్‌లో చేరిక

శాయంపేట, నవంబర్ 9 : మండలంలోని పత్తిపాకకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో గురువారం పార్టీలో చేరా రు. భూపాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన గుమ్మడి రమేశ్, గజ్జి శ్రీనివాస్, కుమార్, రాజు, మనోజ్, గోవర్ధన్, వంశీ, అజయ్, ఆశిక్, నాగరాజు, తుడుం బాబు, పల్లెబోయిన రామకృష్ణ, రషీద్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పత్తిపాకలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆయనకు మద్ధతుగా నిలిచేందుకు బీఆర్ఎస్‌లో చేరినట్లు సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు. మరోసారి ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారె డ్డిని గెలిపిస్తే పత్తిపాక ఇంకా అభివృద్ధి జరుగుతుందని, అం దరూ గులాబీ జెండా కిందకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి తన గెలుపు కోసం కృషి చేయాలని గండ్ర కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు..**

రేగొండ : మండల వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు పల్లెబోయిన తిరుపతి గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతో పాటు 20 మంది కార్యకర్తలకు జిల్లా పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు.



రేగొండ ; బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో గండ్ర జ్యోతి

## ఘనంగా ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



పండ్లు పంపిణీ చేస్తున్న పవన్‌కల్యాణ్

శాయంపేట, నవంబర్ 9 : ఏబీఎస్ఎఫ్ (అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కల్యాణ్ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణి చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతో పాటుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యార్థి సమస్యల పైన ఏబీఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాకేశ్, నరేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కాంగ్రెస్ కపట ప్రేమ

- ఆ పార్టీ రాష్ట్ర పార్టీనా.. జాతీయ పార్టీనా?
- ఇక్కడి ఆరు హామీలు దేశానికి వర్తించవా ?
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- సీఎం కేసీఆర్ సహకారంతో మారిన భూపాలపల్లి రూపురేఖలు
- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
- ఇరువురు నా రెండు కళ్లు
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి అభ్యర్థిగా గండ్ర నామినేషన్
- భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు



జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, పక్కన మంత్రి సత్యవతి, ఎమ్మెల్సీ సిరికొండ, జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : తెలంగాణపై కాంగ్రెస్ కపట ప్రేమ కనబరుస్తున్నదని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం భూపాలపల్లి అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేయగా మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా కొంత మంది నాయకులు, కార్యకర్తలతోనే నామినేషన్ వేస్తానని ఎమ్మెల్యే గండ్ర ప్రకటించినప్పటికీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరాగా బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం నుంచి రిటర్నింగ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జయశంకర్ చౌక్‌లో జరిగిన ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. ఆరు హామీలతో కాంగ్రెస్ తెలంగాణలో ప్రచారం నిర్వహిస్తున్నదని, ఈ హామీలు కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే వర్తిస్తాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు చేయని హామీలను తెలంగాణలోనే అమలు చేస్తారా ? కాంగ్రెస్ రాష్ట్ర పార్టీనా.. జాతీయ పార్టీనా.. సిగ్గు, శరం ఉందా... అని మండిపడ్డారు. భూపాలపల్లిలో సిరికొండ మధుసూదనాచారి, గండ్ర వెంకటరమణారెడ్డి కలిస్తే అభివృద్ధికి అడ్డు ఉండదన్నారు. సిరికొండ మధుసూదనాచారి సీఎం కేసీఆర్‌కు కుడి భుజం అన్నారు. తొలి శాసన సభాపతిగా శాసనసభకు వన్నె తెచ్చాడని, ఎమ్మెల్యేగా భూపాలపల్లిని అభివృద్ధి పథంలో నడిపించగా అనంతరం రమణారెడ్డి మరింత ముందుకు తీసుకుపోయారన్నారు. సీఎం కేసీఆర్ భూపాలపల్లిపై ప్రత్యేక ప్రేమ కనబరుస్తున్నారని, ఈ జిల్లాకు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టారన్నారు.

### కార్యకర్తలు నాకు రెండు కళ్లు

*– ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి*

మధుసూదనాచారి నాయకత్వంలో పనిచేసిన కార్యకర్తలు, రమణారెడ్డి నాయకత్వంలో పనిచేసిన కార్యకర్తలు ఇరువురు నా రెండు కళ్లు అని, వారిని కంటికి రెప్పలా చూసుకుంటానని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు భూపాలపల్లి భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవి అన్నారు. మన రాష్ట్ర పథకాలను స్టడీ చేసి ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారంటే సీఎం కేసీఆర్ పనితీరుకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య, ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీఎం సహకారంతో అభివృద్ధి

**– ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**

భూపాలపల్లి అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపారని, ఈ క్రమంలోనే భూపాలపల్లి రూపురేఖలు మారాయని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమన్నారు. ఆయన వాక్కు నాకు వేద వాక్కు అన్నారు. భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దామన్నారు. తాను ఎమ్మెల్యే, స్పీకర్‌గా భూపాలపల్లిని అభివృద్ధిలో అగ్రభాగంలో నిలిపానని, అది నా గొప్పతనం కాదని, సీఎం కేసీఆర్ సహకారమేనన్నారు. భూపాలపల్లిలో మన అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా సీఎం కేసీఆర్ సీఎం అవుతారని, ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మనందరి లక్ష్యం కేసీఆర్ సీఎం కావడమనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ 20 రోజులు ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేసి సీఎం విశ్వాసాన్ని చూరగొందామన్నారు. భూపాలపల్లి అభివృద్ధిలో నా భాగస్వామ్యం ఉంటుందని, నా జీవితం బీఆర్ఎస్‌కే అంకితమని, నా శక్తి భూపాలపల్లికే అంకితమని అన్నారు.

## ఆలయాల్లో గండ్ర దంపతుల పూజలు

రేగొండ, నవంబరు 9 : లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో తాను మరోసారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ వేయడానికి ముందు మండలంలోని కొడవటంచ ఆలయానికి బీఆర్ఎస్ జిల్లా అ ధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గండ్ర దంపతులను ఆశీర్వదించారు. వారివెంట మోడెం ఉ మేష్‌గౌడ్, ఇంగె మహేందర్, సాయిని విజయ, ముత్యంరావు, కుందూరు ఉమాదేవి, అంకం రాజేందర్, నడిపెల్లి విజ్జన్‌రావు, సామాల పాపిరెడ్డి, మైస భిక్షపతి, కొల్గూరి రాజేశ్వర్‌రావు, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి ,కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కుసుంబ రంజిత్, నడిపెల్లి శ్రీనివాస్‌రావు, కోలెపాక భిక్షపతి, గంజి రజినీకాంత్, కట్లు మధుసూదన్‌రెడ్డి, గంపల లింగయ్య తదితరులున్నారు.

**చెల్పూర్ శివాలయంలో..**

గణపురం : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా గురువారం మండలంలోని చెల్పూర్ శివాలయంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి, మం డల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రేగొండ : కొడవటంచలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు